www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 మార్చి 2023

5

అన్నమయ్య



గిరి ప్రదక్షిణ శుభకరం

- పుష్పగిరి పీఠాధిపతి విద్యా శంకర్ భారతి



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న పీఠాధిపతి

ప్రజాశక్తి - వల్లూరు

పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం శుభకరం కలుగుతుందని పుష్పగిరి మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి అన్నారు. బుధవారం మండలంలోని పుష్పగిరిలో ఉదయం నుంచి పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించి 11 కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన పుష్పగిరిలో వైద్యనాథేశ్వరుడు ఉండడం బ్రహ్మ, విష్ణుమహేశ్వర కొలువైన ఉన్న పుష్పగిరికి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గిరిప్రదక్షిణను విజయవంతం చేశారు. అనంతరం కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరిలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతితో కలిసి కొంత దూరం ప్రదక్షిణ చేసి పీఠాధిపతి ఆశీస్సులు పొందారు.

గ్యాస్ బండ



కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరలను పెంచేసింది. 2022 జులై ఐదున సిలిండర్‌కు రూ.50 చొప్పన పెంచిన సంగతి తెలిసిందే. ఎనిమిది నెలల వ్యవధిలో మరోసారి రూ.50 పెంచడం చర్చ నీయాంశంగా మారింది. 2022 మార్చి, మే ఏడు, జులై ఏడు, తాజాగా మార్చి నెలలతో కలిపి లెక్కిస్తే నాలుగు దఫాలకుపైగా పెంచింది. వరుస ధరల పెరుగుదల ఆయిల్ కంపెనీలకు లాభాల పంటను పండిస్తోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పేరుతో గ్యాస్ ధర లను పెంచుతోంది. తాజాగా బుధవారం ఉదయం గ్యాస్ ధరలను పెంచేసింది. ఫలితంగా జిల్లాపై నెలకు సుమారు రూ.3.5 కోట్ల మే రకు భారం పడనున్నట్లు ఓ అంచనా.

- **సిలిండర్‌పై రూ.50 పెంపు**
- **జిల్లాపై రూ.3.5 కోట్ల భారం?!**

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం వంటింట్లో మంట పెట్టింది. బుధవారం డొమెస్టిక్ గ్యాస్ ధరను రూ.50 మేరకు పెంచేసింది. ప్రకటిత రోజు నుంచి రూ.50 గ్యాస్ ధరను అమలు చేయనుంది. ఫలితంగా గృహిణుల ఖాతాలకు చిల్లుపెట్టింది. ఒకవైపు నిత్యా వసరాలు, కూరగాయల ధరలు మండుతుండగా, మరోవైపు గ్యాస్ ఛార్జీల రూపంలో మహిళల మనీ ప్యాకెట్లను ఖాళీ చేస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలోని 8.12 లక్షల కుటుంబాలపై పెనుభారం పడింది. 2021 ఫిబ్రవరి, మార్చి, జులై, 2022 మార్చి 23, మే, జులై, 20 23 మార్చి మాసాల కలిపితే ఏడు దఫాలుగా రూ.325 మేరకు ధరలను పెంచేసింది. ఈనేపథ్యంలో జిల్లాలో భారత్, హెచ్‌పి, ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సరఫరా కార్యకలాపాలను సాగిస్తున్నాయి. జిల్లాలో 8,12,013 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి నెలా సుమారు ఎనిమిది లక్షల సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు అంచనా. ఇం డేన్ గ్యాస్ ఏజెన్సీ సుమారు నాలుగు లక్షలు, హెచ్‌పిసిఎల్ 2.64 లక్షలు, బిపిసిఎల్ 1.26 లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నాయి. రోజుకు సగటున 28 వేల చొప్పున నెలకు ఎనిమిది లక్షల సిలిండ ర్లు వినియోగమవుతున్నట్లు అంచనా. గతంలో సిలిండర్‌కు రూ.1050 చొప్పున సిలిండర్‌ను చెల్లించాల్సి వచ్చేది. తాజా పెంపుదలతో రూ.1,155 చేరుకుంది. గతంలో గ్యాస్ సబ్సిడీ కస్టమర్ల ఖాతాల్లో జమ చేసేలా మార్పులు చేసిన సంగతి తెలిసిందే. చాలా మంది కస్టమర్ల ఖాతాల్లో సబ్సిడీ జమ కావడం లేదనే వాదన వినిపిస్తోంది. సబ్సిడీ సొమ్ము వినియోగదారుల ఖాతాల్లో జమ చేయకపోవడం, మరోవైపు ఉన్న ఫళంగా గ్యాస్ ధరలను పెంచండం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. రెండేళ్ల నుంచి గ్యాస్ ధరల పెంపు వివరాలను ఓసారి పరిశీలిస్తే 2021 ఫిబ్రవరి 4న రూ.25, మార్చి 15న రూ.50, జులై 25న రూ.25,2022 మార్చి ఒకటిన రూ.25, మార్చి 23న రూ.50, మే ఏడున రూ.50, జులై 7న తాజాగా రూ.50 చొప్పన పెంచుతూ పోయింది. ఫలితంగా సిలిండర్ ధరకు రవాణా ఛార్జీని రూ.40 కలిపితే రూ.1,195 ముట్ట జెప్పుకోవాల్సి వస్తోంది. ఈలెక్కన జిల్లాపై సుమారు రూ.3.5 కోట్ల వరకు భారం పడుతున్నట్లు ఓ అంచనా. కాగా కమర్షియల్ సిలిండర్‌పై రూ.350 పెంచడటం గమనార్హం.

గ్యాస్ ధరల పెంపు దుర్మార్గం : సిపిఎం

మదనపల్లె అర్బన్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధర రు.50, వాణిజ్య సిలెండర్ రు.350 పెంచడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో గ్యాస్ ధరలు రెండు నెలల వ్యవధిలో రెండు సార్లు పెంచడం దారుణన్నారు. 3 సంవత్సరాల క్రితం వరకు రు.417 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ ధర నేడు రు.1155కు పెరిగిందని, గ్యాస్ పైన ఇచ్చే సబ్సిడీ జమలు రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించి, సబ్సిడీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెంచిన ధర ఉపసంహరించేవరకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరసనలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజల పక్షం నిలబడే పిడిఎఫ్ పశ్చిమ రాయలసీమ శాసనమండలి ఉపా ధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం యుటిఎఫ్ కార్యాలయంలో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ, ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న మాట్లాడుతూ ప్రజా, ఉద్యోగుల వ్యతిరేక విధానాలను ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలు ఉండాలని పేర్కొ న్నారు. అందుకోసం నిరంతరం ప్రజల పక్షం నిలబడి వారి కోసం పోరాడుతున్న వారు శాసనమండలి ఎన్నికలలో నిలిచారని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు పాల్పడు తుందన్నారు. న్యాయమైన కోరికలను పరిష్కరించకుండా భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. పాఠశాల విలీనం పేరుతో విద్యా వ్యవస్థను ధ్వంసం చేసిందని విమర్శించారు. ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ, ఉద్యోగాలు భర్త చేస్తామని చెప్పి మిగులు ఉపాధ్యాయులను చూపిం చటం దుర్మార్గమన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచిందన్నారు. పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయ, ఉద్యోగాలు, ఎపిపిఎస్‌సి గ్రూప్ 1, 2, 3, 4 ఇంజినీరింగ్ ఇతర శాఖలలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికై ఉపాధ్యాయులు విద్యారంగ, విద్యాభివృద్ధి కోసం అనేక పోరాటాలు, చట్టసభల్లో మాట్లాడిన కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సామాజిక పోరాటాలలో క్రియాశీలక పాత్ర పోషించి నిరుద్యోగుల పక్షాన నిలబడి ఉద్యోగ, ఉపాధి అవకా శాలు, రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పోతుల నాగరాజును గెలిపించి చట్టసభలకు పంపించాలన్నారు. అధికార పార్టీకి శాసనసభలో, శాసనమండలిలో అత్యధిక మెజార్టీ ఉందని వాళ్లు ఆడింది ఆట పాడిందే పాటగా ఇష్టానుసారంగా ప్రజాస్వామ్యాన్ని కూనిచేస్తూ ఉద్యోగులపై కక్ష కట్టారన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన నిలబడి మాట్లాడే పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి అండగా నిలిచి వారిని గెలిపించి చట్టసభలకు పంపించాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజ, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి , పులి కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, పి.చంద్రశేఖర్, సుబ్బరాయుడు, వెంకటశివ, బాదుల్లా, విజయలక్ష్మి, సి.సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, జిల్లా సమితి సభ్యులు వెంకట్రా యుడు, జకరయ్య, మద్దిలేటి, కొమ్మాద్ది ఈశ్వరయ్య, మస్తాన్, షరీఫ్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.దస్తగిరి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించండి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పిఒలు పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గిరీష పిఒలు, ఎపిఒలకు సూచించారు. బుధవారం శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై పిఒలు, ఎపిఒలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఒలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించి ఎలాంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 84 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అవసరం మేరకు బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్లాలన్నారు. పోలింగ్ అధికారులకు సిబ్బందికి బ్యాలెట్ బాక్స్ ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం వెబ్ కాస్టింగ్ చేయించడం జరుగుతుందని ఓటు వేసే అభ్యర్థి కనపడేటట్లు వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. మార్చి 13వ తేదీ ఉదయం 7:00 గంటలకల్లా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలలో తమ విధులకు సిద్ధంగా ఉండాలన్నారు. పోల్ స్టార్టింగ్ డిక్లరేషన్ ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తప్పకుండా వీడియో తీయాలన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం వివరాలు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. బ్యాలెట్ పేపర్లు సీరియల్ నెంబర్ల వారీగా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పిఒ డైరీలో రాయాలన్నారు. ఓటు వేసే అభ్యర్థికి ఓటర్ స్లిప్పుతో పాటు ఏదో ఒక గుర్తింపు కార్డు తప్పకుండా ఉండాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు ఎలక్షన్ రిజిస్టర్‌లో ప్రతి అంశాన్ని పొందుపరుస్తూ కౌంటర్ ఫైల్ లో ఓటర్ల సిగ్నేచర్ తీసుకోవాలన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పోలింగ్ సిబ్బంది సీరియస్ గా తీసుకోవాలన్నారు. పివో లు పోలింగ్ బూతులకు వెళ్లే ముందు చెక్ లిస్టు ప్రకారం పోలింగ్ మెటీరియల్ ఉన్నాయా లేవా జాగ్రత్తగా చూసు కోవా లన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత పోలింగ్ ఏజెంట్లతో సంతకాలు తీసుకుని వారి సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌కు సీల్ వేయాలన్నారు. ఈ సందర్భంగా పిఒలు, ఎపిఒలకు బ్యాలెట్ బాక్స్ ఓపెన్, క్లోజ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఎన్నికలలో పోలింగ్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి పోల్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

3, 4న వైవీయూలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి(ఆప్కి) మార్గదర్శకం మేరకు యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ స్థాయి క్విజ్ ఛాంపియన్ షిప్-2023 పోటీలు ఈ నెల 3, 4వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు వైవీయూ ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు, క్విజ్ నిర్వాహకులు డాక్టర్ ఆర్.వి.జయంత్ కశ్యప్, ఉన్నత విద్యా మండలి క్విజ్ సమన్వయకర్త ఎం.రమేష్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య జింక రంగా జనార్ధన్, ప్రత్యేక అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కృష్ణారెడ్డి, పరిశీలకులుగా ఆప్కి అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ బి.ఎల్లారెడ్డి, యంగ్ ప్రొఫెషనల్ నగేష్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. క్విజ్ పోటీలకు రాయలసీమ, నెల్లూరు ప్రాంతాలలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి 33 టీములు హాజరవుతున్నాయని తెలిపారు. క్విజ్ పోటీలు ప్రిలిమ్స్, క్వాలిఫైయింగ్, క్వార్టర్ ఫైనల్స్ ఇలా మూడు దశల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఇక్కడ విజేతలైన వారికి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో సెమీఫైనల్ ఉంటుందని తెలిపారు. క్విజ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

11న వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థినుల్లో ప్రతిభ వెలికి తీసి సమాజం, సామాజిక అంశాలపట్ల, దేశ సంస్కృతి, చరిత్ర పట్ల వారికి అవగాహన కల్పించి వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు నగరంలోని యుజి, పిజి కళాశాల విద్యార్థినులకు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 11న వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీకి అమ్మాయిలు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 5లోపు విద్యార్థిని పేరు, కాలేజీ పేరు, సెల్ నంబరు వివరాలతో సమితి కార్యాలయంలో స్వయంగా, వాట్సప్ నంబరు 9440651284, 9440523484 కు పంపాలని పేర్కొన్నారు. 10న ప్రిలిమినరీ రౌండ్ ఉంటుందని తెలిపారు.విజేతలకు 12న బహుమతి ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.5వేలు, రెండవ బహుమతి రూ.4వేలు, మూడవ బహుమతి రూ.3వేలు, కన్సోలేషన్ బహుమతి ముగ్గురికి రూ.500 చెప్పున ఇస్తామని తెలిపారు.

ప్రాక్టికల్స్‌కు 128 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి జిల్లా వ్యాక్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. బుధవారం 64 పరీక్ష కేంద్రాల్లో 4,382 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు రాయాల్సి ఉండగా 4,254 మంది రాశారు, 128 గైర్హాజరయ్యారు. రాష్ట్ర పరిశీలకులు రమణ గుప్తా, డివిఇఒ శ్రీనివాసులరెడ్డి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్స్‌కు ఆదేశాలు ఇచ్చారు.

రేపు మెగా కంటి వైద్య శిబిరం

రాయచోటి: పట్టణంలోని ఎగువ అబ్బవరం అర్చన విద్యా సంస్థలలో శుక్రవారం మెగా ఆరోగ్యశ్రీ కంటి ఆపరేషన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.మదన్ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ శివతేజ రెడ్డి, రెటీనా స్పెషలిస్ట్, డాక్టర్ హారికరెడ్డి రిప్రాక్టివ్ సర్జన్, డాక్టర్లచే వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా కంటి పరీక్షలు జరిపి, కంటికి శుక్లం వున్నవారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేస్తారన్నారు. శుక్లాలు ఉన్నవారికి కడపలో ఉచిత వైద్యం చేయిస్తామన్నారు. కళ్ల సమస్య ఉన్నవారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకు రావాలని పేర్కొన్నారు.

ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి : జెసి

కడప అర్బన్: సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో గర్భిణి శిశు లింగ నిర్ధారణ, మాతా శిశు మరణాల నిర్మూలనపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ బాలల లింగ నిష్పతిని గమనిస్తే.. బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానత బాలికల సెక్స్ రేషియోను అధికంగా పెంచడానికి అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయడమే ఈ పిసి పీఎన్డిటీ కమిటీ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కడప జిల్లాలో ఎక్కడయినా "లింగ వివక్ష" జరుగుతోందని, బాధితురాలు కానీ, కుటుంబ సభ్యులు కానీ, ఇతరులు కానీ.. తగు ఆధారాలతో తమ ద్రుష్టికి తీసుకు వస్తే వారికి పారితోషికాన్ని అందజేస్తామని తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి



కలెక్టర్‌కు మొక్కను ఇస్తున్న విజయశేఖర్

ప్రజాశక్తి-రాయచోటి

కలెక్టర్ గిరీషను జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి విజయశేఖర్ బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి విజయశేఖర్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా వచ్చానని పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, లిక్కర్, గ్యాంబ్లింగ్ నివారణపై ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి'


ప్రజాశక్తి-రాయచోటి

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించాలని అధికారులను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. బుధవారం విజయవాడ నుండి ఎమ్మెల్సీ ఎన్ని కలకు సంబంధించి జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీష, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ సత్యనారాయణ, నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మెటీరియల్ లోకల్‌గా కొనుగోలు చేసుకొని, పోలింగ్ సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్‌లకు శిక్షణ అందించాలని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి అంశాన్నీ నిశితంగా పరిశీలించి ఏర్పాట్లలో ఎక్కడ లోటు లేకుండా చూడాలని ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బంది కూడా శిక్షణ ఇవ్వాల న్నారు. అనంతరం కలెక్టర్ గిరీష మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని వివరించారు. ఓటర్ స్లిప్‌లు పంపిణీ జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. మెటీరియల్ సిద్ధం చేయడం జరిగిందిన్నారు. ఈ రోజు ప్రిసైడింగ్ అధికారులు, ఏపీఒలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్చి 8వ తేదీ మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నామన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌పై ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు చెక్‌పోస్ట్‌ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచుతున్నామన్నారు.

ఉత్తుత్తి హామీలతో అధికారంలోకి జగన్ : 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఉత్తుత్తి హామీలతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగలరాయుడు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 85 శాతం హామీలను నెరవేర్చామని, మిగిలిన 15 శాతం హామీలు కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని విజయవాడలో మీడియా సమావేశంలో జగన్ రెడ్డి వెల్లడించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. టిడిపి అధికారంలో ఉంటే కరువుకాటకాలు, తాను అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సకాల వర్షాలు కురుస్తున్నాయని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే కరోనాతో ప్రపంచమే కకావికలమైందని గుర్తు చేశారు. కరోనాతో రెండేళ్ల లాక్‌డౌన్ కారణంగా ప్రకృతిలో కాలుష్యం తగ్గి వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. వానలు సమృద్ధిగా ఉన్నా ఏ డ్యామ్ కింద ఏ రైతు పంటలు వేశారో జగన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. ఎరువులు, పైపులు అధిక ధరలతోనూ, రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడంతోనూ ఏ రైతు వ్యవసాయం చేయడానికి ముందుకు రావడంలేదని పేర్కొన్నారు. అందరి కడుపులు నింపే రైతు కడుపు కొట్టిన దరిద్రమైన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సమయానికి వేతనాలు అందక వారు ఉప్పు, పప్పు, వైద్యానికి అప్పులు చేసుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు 35 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వారు కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి రూ 5 లక్షలతో ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చి మడమ తిప్పి గృహ నిర్మాణ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు తోనే ఇళ్లు నిర్మించుకోవాలని ప్రజలపై ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. సిమెంటు, స్టీలు, ఇసుక ధరలు పెరగడంతోనూ మేస్త్రి, ప్లంబర్ కూలీలు నాలుగు రెట్లు పెరగడంతోనూ పేదవారు ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్నారని., ఐనా జగన్ రెడ్డి ఇసుక, కంకరకు రూ.వేయి రాయల్టీ విధించి ప్రైవేటు పరం చేశారని విమర్శించారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ఇసుకను ఉచితంగా అందజేశామని గుర్తు చేశారు. టిడిపి హయాంలో హిందువులు, మైనారిటీలు, క్రైస్తవులకు పండుగ కానుకలు అందజేసేవారని, జగన్ రెడ్డి వాటిని కూడా దిగమింగాడని ఆరోపించారు. పేదలకు ఆసరాగా నిలిచే కళ్యాణమస్తు పథకానికి పదవ తరగతి అర్హత నిబంధనతో అనేకమంది పథకానికి నోచుకోకుండా పోతున్నారని తెలిపారు. చదువుకోని వారు పెళ్లిళ్లు చేసుకోరా అని ప్రశ్నించారు. పల్లెలు, పట్టణాలలో అభివృద్ధి అగమ్య గోచరంగా మారిందని పేర్కొన్నారు. సర్పంచులను కేవలం ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనత వైసీపీ దేనన్నారు. జగన్ రెడ్డికి కడప బిడ్డడి పౌరుషం ఉంటే మద్యపాన నిషేధం చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బత్యాల



డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

అక్రమాలపై విచారణ జరపాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు విషయంలో కడప జిల్లా డిఇఒ దేవరాజు అక్రమాలకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పనిసర్దుబాటులో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పట్ల డిఇఒ దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాల్పడ డానికి నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని సర్దుబాట్ల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ, సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ ప్రాతినిధ్యం చేయగా డిఇఒ ఛాంబర్, కార్యాలయం నుంచి బయటకు వెళ్లా లంటూ బెదిరిస్తూ దురుసుగా ప్రవర్తించడం తగదని పేర్కొన్నారు. తనకు ఇష్టం వచ్చినట్లు పని సర్దుబాటు చేస్తానని ప్రభుత్వ ఉత్తర్వులను సైతం తాను లెక్కచే యనని మీరు ఏం చేసుకుంటారో చేసుకోకండి అంటూ కేకలు వేయడం డిఇఒకు తగదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను మేరకు మాత్రమే పని సర్దుబాటు చేయాలి తప్ప డిఇఒ ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీలు లేదన్నారు. డిఇఒ వెంటనే ఏవైతే అక్రమ పని సర్దుబాట్లు చేశారో వాటిని వెంటనే సవరించి ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించాలని లేనిపక్షంలో కడప జిల్లా కలెక్టర్‌కు విద్యా శాఖ ఉన్నతాధికారులకు ఆయనపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజస్ అహమద్ నాయకులు కరీ ముల్లా, గోపీనాథ్, కిరణ్ కుమార్, దేవదత్తం, సూర్యకుమార్, శివశంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర వసతి గృహంలో జడ్జి తనిఖీ

ప్రజాశక్తి - కడప

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత బుధవారం ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహం, చౌడమ్మ కృద్ధాశ్రమాన్ని సందర్శించారు. అక్కడ వారికి అందుతున్న వసతులు, సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. పిల్లలకు అందుకున్న వసతి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. చౌడమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలుర వసతి గృహం సూపరింటెండెంట్, పిల్లలు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ సాదు సురేష్

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

గాలికుంటు వ్యాధిని నివారించడానికి పశువులకు టీకాలను వేయిద్దామని పశు వైద్యాధికారి డాక్టర్ సాదుసురేష్ తెలిపారు. బుధవారం నిమ్మనపల్లి పంచాయతీ పరిధిలో గాలికుంటువ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు టీకాలు వేశామని తెలిపారు. గాలికుంటువ్యాధి సోకిన పశువు మేత మేయకుండా అనారోగ్యం బారిన పడుతుందన్నారు. దీనివలన ఆవులో పాల దిగుబడి సామర్థ్యం తగ్గుతుందని, సకాలంలో ఎదకు రాకుండా చూళ్ళు నిలవడం కూడా జరుగుతుందని పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా 14,500 పాడి ఆవులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** టీకాలు వేయడం ద్వారా గాలికుంటు వ్యాధిని నిర్మూలించి పాడి రైతుల ఆర్థిక ప్రగతిని సాధిద్దామని రాజంపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు అబ్దుల్ ఆరిఫ్ పేర్కొన్నారు. బుధవారం పెద్దకారంపల్లె పంచాయతీ లోని ఉప్పరపల్లె, రాజంపేట పట్టణ పరిధిలో గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఆరిఫ్ మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా బుధవారం 189 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్, జెవిఒ ఎం.వరదయ్య, అటెండెంట్ బి.హరిబాబు పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండలం పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో చెయ్యేరు వరద బాధితునికి జనసేన పార్టీ రాజంపేట ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకట రమణ ప్రతినిధులు బుధవారం వరద బాధిత కుటుంబానికి ఇంటి నిర్మాణానికి రూ.75 వేలు అందజేశారు. 2021 నవంబర్‌లో చెయ్యేరుకు వరద పోటెత్తడంతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి పరీవాహక ప్రాంతాలలో అపార ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఇందులో శివారెడ్డి అనే బాధితుడు ఇళ్ల, పశువులు, భూమి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలాడు. కొడుకు, కూతురు తో కలిసి చిన్న తాత్కాలిక ప్లాస్టిక్ పరదాల ఇంటిలో దుర్భర జీవనం గడుపుతున్నాడు. అధికార పార్టీ నేతలను, అధికారులను కలిసినా ఎవరూ సహాయం చేయక పోవడంతో జనసేన ఇంచార్జి మలిశెట్టి వెంకట రమణ ముందుకు వచ్చి సహాయం అందించారు. ఇందులో భాగంగా కుటుంబ పోషణ కోసం గతంలో రూ 25 లు ఇవ్వగా, ఇంటి నిర్మాణం కోసం రూ 75 వేలు బుధవారం మలిశెట్టి వెంకట రమణ రాయల్ ప్రతినిధులు బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు, వెంకటయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, సుబ్బయ్య పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో టిడిపి నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల కేంద్రం బి.కొత్తకోటకు చెందిన కృష్ణారెడ్డి కుమారుడు చేతన్ రెడ్డి, రుషితారెడ్డిల వివాహ వేడుక మదనపల్లిపట్టణంలో ఘనంగా జరిగింది. వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకకు నూర్ అహ్మద్, మదార్‌సాబ్, టిడిపి నాయకులు హజరయ్యారు.

సమీవుల్లా మృతి బాధాకరం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కరోనా విపత్కర పరిస్థితులలో, ఇతర ఆనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఎంతో మందికి విశేష సేవలు అందించిన అంబులెన్స్ డ్రైవర్ సమీవుల్లా మృతి చెందడం చాలా బాధాకరం అని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. బుదవారం మృతుని నివాసం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ ఫాయాజూర్ రహ్మాన్, షబ్బీర్‌తో కలిసి నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అలిమాబాద్‌వీధికి చెందిన సమీవుల్లా అంబులెన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ ఎంతో మంది ప్రాణాపాయస్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడారని అన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించడం బాధకరమన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

నల్లగంగమ్మ ఆలయ సందర్శన

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ప్రసిద్ది చెందిన సంబేపల్లెలోని శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ ఆలయాన్ని ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమూర్తి , ఐసిఐసిఐ ఫౌండేషన్ ఎస్‌పిఎం శిరీష, డిడిఒ రాజేశ్వరి లు బుధవారం సందర్శించారు. ఆలయ అర్చకులు వెంకటశేషయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సర్పంచ్ అంచల రామచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు గడికోట చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌ఎంపి వీరశంకర్‌లు వారిని దుశ్శాలువాతో సత్కరించారు.



పంచాయతీ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

వేలంపాట ఆదాయం రూ.12.12 లక్షలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వేలంపాట ద్వారా నిమ్మనపల్లి పంచాయతీకి రూ.12.12 లక్షలు భారీ ఆదాయం సమకూరినట్లు ఎంపిడిఒ లీలామాధవి తెలిపారు. బుధవారం స్థానిక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి గిరిధర్‌నాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. 18మంది వేలంపాటలో పాల్గొనగా, వారపుసంతను రూ.6.35 లక్షలకు చింతపర్తి గ్రామం రాములవారిపల్లెకు చెందిన ఆర్.సోమశేఖర్ దక్కించుకున్నారు. బస్టాండ్ గేటును ఈతకట్ట చంద్రశేఖర్ రూ.1.21 లక్షలకు సొంతం చేసుకున్నారు. 9 పంచాయతీ రూములకు వేలంపాట నిర్వహించగా ఏడాదికి రూ.4.56లక్షలు ఆదాయం సమకూరింది. వారపుసంత రూ.6.35 లక్షలు, బస్టాండ్ గేటు రూ.1.21లక్షలు, పంచాయితీ షాపు రూముల బాడుగ రూ.4.56లక్షలు, మొత్తంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రూ.12.12లక్షలు ఆదాయం సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప, వార్డు సభ్యులు, సచివాలయ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పెన్షన్ కానుక పంపిణీ

బి.కొత్తకోట : స్థానిక నగర పంచాయతీ నాలుగు, ఒకటో సచివాలయాల పరిధిలో బుధవారం లబ్ధిదారులకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ చేశారు. నాలుగో సచివాలయ కన్వీనర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, ఒకటవ సచివాలయం కన్వీనర్ చాంద్‌బాషాలు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సచివాలయాల కన్వీనర్ల అధ్యక్షులు రెడ్డిహరి ఆదేశానుసారం 1వ తేదీన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల సహకారంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగిందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వేలిముద్రలు రాని వారికి, ముఖఆధారంగా పెన్షన్లను అందజేయాలని సూచించిందని తెలిపారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో అర్హులందరికి పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఒ



అధికారులకు సూచనలు ఇస్తున్న ఆర్‌డిఒ ఎంఎస్.మురళి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మదనపల్లి ఆర్‌డిఒ ఎంఎస్.మురళి బుధవారం తనిఖీ చేశారు. ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలని, అందుకు పోలింగ్ కేంద్రాలలో తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని తహశీల్దార్ మంజుల, ఎంపిడిఒ లీలామాధవి, ఎంఇఒ రాజగోపాల్, ఎస్ఐ ఫాతిమాలకు సూచించారు. అనంతరం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 726 మంది పట్టభద్రులు, ఐదుగురు ఉపాధ్యాయ ఓటర్లుగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 44 పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం చేసినట్లు తెలిపారు. మండల అధికారులు ఓటింగ్ సరళిపై ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటర్లు బ్యాలెట్ పేపర్‌లో నచ్చిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు-(1) గుర్తును తప్పనిసరిగా వేయాలని, ఆ తర్వాత క్రమంగా ప్రాధాన్యత కలిగిన సంఖ్యను ఇతర అభ్యర్థులకు ఇవ్వాలని అన్నారు. ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించటానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా నేర చరిత్ర కలిగిన వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయటానికి ప్రణాళిక సిద్ధం చేయాలని ఎస్ఐ ఫాతిమాకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరిధర్ నాయక్, విఆర్‌ఒ రజినీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు. **కలికిరి :** ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆర్‌డిఒ మురళి తనిఖీ చేశారు. ఈనెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కలికిరి ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రాన్ని బుధవారం తహశీల్దార్ భాగ్యలత తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గంగయ్య, ఎస్ఐ లోకేష్ రెడ్డి, విఆర్‌ఒ విశ్వనాథ్ పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడుదాం : ఆర్‌ఆర్

ప్రజాశక్తి-చిన్నమండెం

వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడుదామని నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కేసపురం, దిగువ గొల్లపల్లె, హరిజనవాడ, సద్దల గుట్టపల్లె, ఇదేంఖర్మ మన రాష్ట్రానికి, రచ్చ బండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో వీధిలైట్లు ఎక్కడా వెలగడం లేదని వాటిని పట్టించుకొనే నాధుడే లెడరని ప్రజలు రమేష్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో రోడ్లు సక్రమంగా లేవని గుంతల మయమైన రోడ్లు ఉన్నాయని పెంచిన నిత్యవసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు వల్ల పేదవారి నడ్డి విరుస్తుందని ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. గ్రామాల్లో, పట్టణాల వీధుల్లో ఎక్కడ చూసిన మురికి నీరు నిలువ ఉండడం వలన అవి కుళ్ళి, దోమలు ఎక్కువయ్యని వాటి వల్ల విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. చంద్రబాబు హయాంలో పేద ప్రజలు సుఖంగా జీవించారని, వారి కొరకు అహర్నిశలు కష్టపడుతూ సరుకుల ధరలు పెంచకుండా, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కట్టడి చేశారన్నారు. కార్యక్రమంలో చిన్నమండెం మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ బెల్లం నరసింహారెడ్డి , రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్ వలి,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అలగాని రెడ్డెప్ప, యూనిట్ ఇన్‌ఛార్జి హరి, అమర్నాద్‌రెడ్డి, తహజీద్దీన్ ఖాన్, సత్యరెడ్డి, హాజీ, మన్సూర్ పాల్గొన్నారు



రమేష్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి-గాలివీడు

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల పోటీలలో పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజును విద్యావంతులు, ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలసి పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. విద్యావంతులు ఉన్నతంగా ఆలోచించి సమస్యల పరిష్కారం చేసే వ్యక్తిని గెలిపించాలని కోరారు. ఈ నెల 13న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను, పట్టభద్రులను కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఓబులమ్మ, సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మీదేవి ఉపాధ్యక్షుడు భాస్కర్, విఆర్‌ఎ సంఘం జిల్లా అధ్యక్షుడు భోగీశ్వరయ్య, పాల్గొన్నారు.

కార్డియో పల్మనరీతో గుండెపోటు నయం

ప్రజాశక్తి-కలకడ

కార్డియో పల్మనరీతో గుండెపోటు నయం అవుతుందని ఏనుగొండపాలెం పంచాయతీ కార్యదర్శి జయచంద్ర పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయము నందు గుండెపోటు వచ్చిన వ్యక్తికి చేయవలసిన ప్రథమ చికిత్స గురించి సిబ్బందికి తెలియజేశారు. గుండెపోటుకు గురైన వ్యక్తిని పడుకోబెట్టి రెండు చేతులతో గుండెపై నొక్కి పట్టి ప్రథమ చికిత్స చేసినచో గుండెపోటుకు కొంత మేర ఉపశమనం లభిస్తుందని వారికి తెలియజేశారు.

వాహనాల తనిఖీ

చిన్నమండె: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని రాయచోటి-బెంగళూరు జాతీయ రహదారి చెక్‌పోస్టు దగ్గర బుధవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.వాహనాలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు మంజూరు

ములకలచెరువు : ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ఎట్టకేలకు ప్రభుత్వం ప్రోత్సాహక నిధులు మంజూరైనట్లు ఇన్‌ఛార్జి పంచాయతీ విస్తరణాధికారి మనోహర్ తెలిపారు. నవాబుకోటకు రూ.10 లక్షలు కాట్నగాళ్ల రూ.10 లక్షలు, రంగసముద్రం రూ.10లక్షలు, మాడుమూరు పంచాయతీకి రూ.5 లక్షల నిధులు మంజూరైనట్లు పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, విష్ణు, ఈశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధి పనుల కోసం నిధులను వినియోగిస్తామన్నారు.

మిట్స్ ప్రొఫెసర్‌కు జాతీయ స్థాయి అవార్డు

కురబలకోట : మండల పరిధిలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ జిఎన్.వివేకానందకు జాతీయ స్థాయి ఐఇఐ యంగ్ ఇంజినీర్ అవార్డును అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. జ్యోతిబా పూలే రోహిల్‌ఖండ్ విశ్వవిద్యాలయం, బరేలీలో జరిగిన ఈ కార్యక్రమం లో ఐఇఐ కోల్‌కతా ద్వారా కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగంలో యంగ్ ఇంజనీర్స్ అవార్డ్ 2021-22 జరిగిన 35వ నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ కంప్యూటర్ ఇంజనీర్స్ ప్రారంభ సెషన్‌లో దీనిని ప్రదానం చేశారని అన్నారు. కంప్యూటర్ కంప్యూటర్ సైన్స్ రంగంలో వివేకానంద చేసిన పరిశోధన, అభివృద్ధి గురించి జాతీయస్థాయి అవార్డును అందజేసినట్లు తెలిపారు. అవార్డును అందుకున్న జిఎన్.వివేకానందను కళాశాల కరస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల అభినందనలు తెలిపారు.

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

చిట్వేలి : ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని చిట్వేలి ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మందా నాగేశ్వర్ డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్‌సి వర్గీకరణ బిల్లు కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు బుధవారం సమస్మరణ సభ నిర్వహించారు. అనంతరం ఎస్‌సి వర్గీకరణ బిల్లు కోసం అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమం గత 28 సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టకపోగా, నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ఇలాగే కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రాణ త్యాగాలకైనా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా నాయకులు మంద విశ్వనాథం, నగిరిపాటి యానాదయ్య, సీనియర్ నాయకులు మంద సుధాకర్, ఎలకచర్ల శ్రీనివాసులు, తాళ్లపాక కొండయ్య, కిష్టయ్య, చిన్న కనకయ్య, కిరణ్ కుమార్, దూరి రమేష్ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమర వీరులకు ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకుల నివాళులర్పించారు. ఎస్‌సి వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన వారి అడుగు జాడల్లో నడుస్తామని నియోజక వర్గ ఇన్‌ఛార్జి దుమ్ము చిన్న మాదిగ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు భవాని వెంకటేష్, పలక రవి, మండల కన్వీనర్ చౌడప్ప, జెకె శ్రీనివాసులు, గంగన్న, నరసింహులు, రామప్ప, ఉతన్న, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ ఆర్.కె.రఘు, ముని, శివయ్యలు పాల్గొన్నారు.

యూరియా తిని ఏడు గొర్రెలు మృత్యువాత

ప్రజాశక్తి-వీరబల్లి

మండల పరిధిలోని డి.రాచపల్లి పంచాయతీ గొల్లపల్లిలో అనగాని వెంకటరమణ చెందిన ఏడు గొర్రెలు యూరియా కలిపిన బియ్యం తిని ఒకేసారి మృత్యువాత పడ్డాయి. పశు వైద్యులు ప్రథమ చికిత్స అందించి మూడు గొర్రెలను రక్షించారు. మేత కోసం గొర్రెలను తోలుకొని పొలంలోకి తీసుకెళ్లగా పొలంలో యూరియా కలిపిన బియ్యం తిని ఏడు గొర్రెలు మృత్యువాత పడ్డాయని బాధితులు తెలిపారు. దాదాపు రూ.1.50లక్షల వరకు నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గాలివీడు

ఈనెల 13వ తేదీన జరిగే గ్రాడ్యుయేట్, ఎమ్మెల్సీ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. బుధవారం బిఎల్‌ఒలకు ఓటు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 69 ఓట్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి 1100 ఓట్లు ఉన్నాయని తెలిపారు.

పాదయాత్రను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-కలికిరి

యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేద్దామని బెస్త సాధికార సంఘం జిల్లా అధ్యక్షులు కదిరి దుర్గ కోరారు. బుధవారం స్థానిక కలికిరి క్రాస్ రోడ్ లోని టిడిపి కార్యాలయంలో జిల్లా బెస్త సాధికార సంఘం జిల్లా అధ్యక్షులు ముంబై (కదిరి) దుర్గ విలేకులతో మాట్లాడుతూ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు నారా లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని పుంగనూరు, పీలేరు, నియోజకవర్గాలలో ఉన్న బెస్తకుల సంఘ సభ్యులతో చర్చించినట్లు తెలిపారు. ఈనెల 5న పీలేరు మండలంలో ప్రారంభం కానున్న యువగళం పాదయాత్రలో అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట, బిసి సంఘం ఉపాధ్యక్షుడు సుందర్, పీలేరు నియోజవర్గం టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు కె.ఆగస్త్యేశ్వర్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ వర్మ, టిడిపి నాయకులు మల్లికార్జున, రమణ, రాఘవరెడ్డిలు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపి వైద్యులు నిబంధనలు పాటించాలి

-డిప్యూటీ డిఎంహెచ్ఒ చెన్నకృష్ణ

ప్రజాశక్తి-నందలూరు

ఆర్‌ఎంపి వైద్యులు నిబంధనలు పాటించి ప్రథమ చికిత్స కేంద్రాలను నిర్వహించుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ చెన్నకృష్ణ పేర్కొన్నారు. బుధారం ప్రయివేట్ వైద్యశాలలపై రాజంపేట డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ చెన్న కృష్ణ మంగళవారం స్థానిక వైద్యబృందంచే ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారం మేరకు మండల కేంద్రంలోని రెండు ఆర్‌ఎంపి వైద్య కేంద్రాలు తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆకస్మిక దాడులలో ప్రాథమిక చికిత్స అందించాల్సిన ఆర్‌ఎంపి డాక్టర్లు స్టెరాయిడ్స్, యాంటీబయాటిక్స్ వాడడాన్ని గమనించినట్లు తెలిపారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన ఆర్‌ఎంపి వైద్యులు వారి పరిధిని దాటి చికిత్సలందిస్తూ దోచు కుంటున్న విషయాలను బట్టబయలు చేసామని ఆయన అన్నారు. అందరికీ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు సృజన, చంద్రశేఖర్ రెడ్డి, ఎఎస్ఐ శంకర్ నాయక్, సిహెచ్ఒ వెంకటరమణ, వైద్య సిబ్బంది లక్ష్మయ్య, పోలీసు దర్బార్ పాల్గొన్నారు.

టిబి వ్యాధి పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-పీలేరు

టిబి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. బుధవారం టిబి వ్యాధి నివారణ వారోత్సవాల సందర్భంగా పీలేరు టిబి యూనిట్ క్షయ నివారణ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతు టిబి వ్యాధి "మైక్రో బాక్టీరియమ్ ట్యూబర్ క్లోసిస్ "అనే బాక్టీరియా గాలితో కలిసి వ్యాప్తి చెందే అంటు వ్యాధి అన్నారు. రెండు వారలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, గళ్ళలో రక్తం పడటం, టిబి వ్యాధి లక్షణాలని, ఇవి కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా గళ్ళ పరీక్ష చేసుకుని, ఉచిత మందులు పొందాలని సూచించారు. బాధితులకు పోషకాహారం కోసం నెలకు రూ.500 వంతున అకౌంట్ లో జమ చేయడం వేయడం జరుగుతుందని తెలిపారు. టిబి ముక్త్ భారత్ లో భాగంగా క్షయ మిత్రలు టిబి రోగులను దత్తత తీసుకోవడం ద్వారా పోషకహారం అందివ్వడం జరుగుతుందని, తద్వారా రోగులు తొందరగా కోలుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, హెచ్ఇ ఉషారాణి, సూపర్వైజర్లు మోహన్, పవన్ కుమార్, పుష్పలత, చంద్రలేఖ, ఆశ కార్యకర్త లక్ష్మి దేవి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగలు చోరీ కేసులో నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్ఐ రామ్మోహన్ వివరాల మేరకు పట్టణంలోని మదనపల్లి మెయిన్ రోడ్డు, బత్తలాపురం క్రాస్ వద్ద రాబడిన సమాచారం మేరకు డి.పెద్దవీరప్ప కుమారుడు డేరంగుల ఓబులేసు(28)ను నగల చోరీ కేసులో అరెస్టు చేశామన్నారు. తాకాటంవారిపల్లెకు చెందిన డేరంగుల ఓబులేసు కూలీ పనులు చేసుకుని జీవిస్తూ ఉండేవాడని పేర్కొన్నారు. మద్యానికి అలవాటు పడి, తనకు వచ్చే కూలీ డబ్బులు వ్యసనాలకు సరిపడక పోవడవంతో, ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించు కొన్నాడని చెప్పారు. ఈ క్రమంలో గతేడాది డిసెంబర్2న సుమారు 11 గంటలకు నిందితుడు అక్క ఉత్తమ్మ ఇంటిలో ఆమె లేని సమయం చూసి ఇంటిలోనికి ప్రవేశించి బీరువా పగలగొట్టి బంగారు నగలు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని అన్నారు. నిందితుడిని పెద్దమనుషుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుంచి 18 గ్రాములు విలువ చేసే బంగారు నక్లెస్, మూడు గ్రాములు విలువ చేసే ఒక జత బంగారు జాలర్లు, రెండు జతలు బంగారు కమ్మలు సుమారు 10 గ్రాములు, మొత్తం 31 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటిలు విలు రూ.1.20లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ నాగరాజ్‌గౌడ్, కానిస్టేబుల్ శేఖర, వెంకటరమణ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని చోటు చేసుకుంది. బుధవారం బైపాస్ రోడ్డులో గల పద్మప్రియ కల్యాణ మంటపం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంలో వెళుతున్న ఓవ్యక్తి మృతి చెందాడు. శరీరం ఛిద్రమవడంతో మృతుడెవరో గుర్తు పట్టలేని విధంగా ఉంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన పట్ల పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో వైసిపి నాయకుడికి గాయాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె



ప్రమాదంలో గాయపడిన సురేంద్ర రెడ్డి

రోడ్డు ప్రమాదంలో వైసిపి నాయకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం నిమ్మనపల్లె మండలంలో చోటు చేసుకుంది. మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్ఐ రమణారెడ్డి సోదరుడైన రాచవేటివారి పల్లెకు చెందిన వైసిపి నాయకుడు కె.సురేంద్ర రెడ్డి(65) ఇంటి నుంచి తన ద్విచక్ర వాహనంలో బయలుదేరి మదనపల్లెకు వెళుతుండగా, రాచవేటివారి పల్లె సమీపంలోని ఏటి వద్ద వెనకనుంచి వచ్చిన లగేజ్ వాహనం ఢీకొంది. ప్రమాదంలో సురేందర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. తలతోపాటు ఇతర శరీర భాగాలపై గాయాలయ్యాయి. వాహన డ్రైవర్ లగేజ్ వాహనాన్ని అక్కడే వదిలి, మరో వాహనంలో గాయపడిన సురేందర్‌రెడ్డిని మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించి వెళ్లిపోయాడు. బాధితుడు స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నాడు. ప్రమాద సమాచారాన్ని ఔట్ పోస్ట్ పోలీసులు నిమ్మనపల్లె పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ఫాతిమా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పొలంలో వృద్ధ రైతు దారుణ హత్య



మృతిచెందిన నారాయణరెడ్డి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

బోరు బావి వద్ద సాగునీటి కోసం పెద్దనాన్న తమ్ముడికి కుమారుడు ఘర్షణ పడి ఆవేశంతో వృద్ధ రైతుని దారుణంగా హత్య చేసిన సంఘటన బుధవారం తంబళ్లపల్లి మండలంలో జరిగింది. మొలకలచెరువు సిఐ షాదిక్ ఆలీ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలం లోని గోపిదిన్నె పంచాయితీ కొత్తపల్లెకు చెందిన కురవపల్లి నారాయణరెడ్డి(70) తమ్ముడు భార్గవరెడ్డి కుమారుడు సురేంద్ర రెడ్డి(37) బుధవారం ఉదయం బోరు వద్ద వెళ్లారని తెలిపారు. నారాయణరెడ్డి గేట్ వాల్ ద్వారా పంటకు నీళ్లు వదిలాడన్నారు. ఇంతలో నరేంద్ర రెడ్డి గేట్ వాల్ ఆఫ్ చేస్తుండగా వృద్ధుడు తన వద్ద ఉన్న చేతి కర్రతో కొట్టాడని తెలిపారు. దీంతో అతడు ఘర్షణకు దిగి తోసివేసి బండ రాతితో బాదడంతో తీవ్ర రక్తస్రావంతో మృతి చెందినట్లు తెలిపారు. చనిపోయాడని భయంతో నరేంద్ర రెడ్డి వృద్ధుడి మృతదేహాన్ని కొంత దూరంలో ఉన్న బోరు మోటార్ వద్ద ఉన్న ట్రాన్స్‌పార్మర్ వద్దకు తీసుకెళ్లి విద్యుత్ షాక్ తో మృతి చెందాడని తండ్రి, బంధువులకు ఫోన్లో చెప్పాడని అన్నారు. ఇంతలో ఆ పొలానికి సమీపంలో ఆలయం వద్ద ఉన్న గ్రామస్తులతో పెద్ద నాన్నకు కరెంట్ షాక్ మృతి చెందాడని కరెంట్ సరఫరా నిలిపివేయాలని అరవడంతో అక్కడివారు సరఫరాలను నిలిపి వేయించారని చెప్పారు. అప్పటికే గ్రామస్తులు కుటుంబీకులు, సంఘటన స్థలానికి చేరి తీవ్ర రక్తస్రావంతో మృతి చెందాడని నారాయణరెడ్డిని చూసి బోరున విలపించారు. పోలీసులకు సమాచారం ములకలచెరువు సిఐ షాదిక్ అలీ, మదనపల్లి డిఎస్‌పి కేశప్ప లు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. స్థానిక విఆర్‌ఒ విశ్వంబరనాయుడు సమక్షంలో పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు ఆనంద్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-పీలేరు



మృతి చెందిన విద్యార్థి టి.రఘునాథ్

మిత్రులతో కలిసి ఈతకెళ్లి ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన పీలేరులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీ సత్య సాయి జిల్లా, ముదిగుబ్బ కృష్ణానగర్ కు చెందిన టి. రఘునాథ్(16) పీలేరులోని ఓ ప్రవేటు కళాశాలలో మొదటి సంవత్సరం ట్రిపుల్ ఈ డిప్లమా చదువుతూ ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్నాడు. బుధవారం ఆరోగ్యం సరిలేదంటూ తోటి మిత్రులతో కలిసి క్లాస్‌కు సెలవు పెట్టాడని తెలిసింది. బుధవారం మధ్యాహ్నం స్థానిక తిరుపతి రోడ్డుకు సమీపంలోని గుర్రంవారి చెరువుకు స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళాడు. వెళ్లిన ఏడుగురు విద్యార్థుల్లో ఇద్దరికీ మాత్రమే ఈత వచ్చని, మిగిలిన ఐదుగురికి ఈదడం తెలియదని చెప్పారు. ఈత వచ్చిన టి. రఘునాథ్ చెరువులోకి డై వేసి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ సంఘటన సమాచారం అందిన వెంటనే అర్బన్ సిఐ ఎన్. మోహన్ రెడ్డి, అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని చెరువులోంచి వెలికి తీశారు. పోలీసులు ఈ సమాచారాన్ని విద్యార్థి తల్లిదండ్రులకు అందించి, శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సిఐ మోహన్ రెడ్డి, ఎఎస్ఐ హేమ సుందర్, సిబ్బంది, లీడింగ్ ఫైర్ మ్యాన్ హేమాద్రిరెడ్డి, ఫైర్ మెన్లు ఏ.రెడ్డి శేఖర్, ఎస్.వెంకటరమణ, డ్రైవర్ శ్రీనివాసులు, హోంగార్డు ఎస్.రాజేష్ పాల్గొన్నారు.

50 లీటర్ల నాటుసారా స్వాధీనం

ములకలచెరువు : అక్రమంగా తరలిస్తున్న నాటుసారా స్వాధీనం చేసుకొని ఒక నిందితుడిని అరెస్టు చేసి బొలేరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఇబి సిఐ మల్లిక తెలిపారు. సిఐ వివరాల మేరకు..సర్కిల్ పరిధిలోని పెద్దమండ్యం మండలం గుడిసాని చెరువు క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక బొలేరో వాహనం నిలపకుండా వేగంగా వెళ్లిపోయిందన్నారు. తన సిబ్బంది వాహనంతో, వెంబడించి బొలేరో వాహనాన్ని తనిఖీ చేయడంతో అందులో 50 లీటర్ల నాటుసారా ఉన్నట్లు గుర్తించనట్లు తెలిపారు. పెద్దమండ్యం మండలం రామా నాయక్ తండాకు చెందిన డ్రైవర్ క్రిష్ణానాయక్(37)ను అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ వెళ్లడించారు.